ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.08.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బంగ్లాదేశ్ లో నివసిస్తున్న భారతీయులతో దౌత్యపరమైన మార్గాల ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ జై శంకర్ రాజ్యసభలో ప్రకటన చేశారు.
2. పీఎం జన్‌ధన్ ఖాతాలు, కనీస నగదు నిల్వ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలకు కనీస నగదు నిల్వ అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.
3. పదో జాతీయ చేనేత దినోత్సవం రేపు దేశ వ్యాప్తంగా జరగనుంది. ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధనకర్ సంత్ కబీర్ అవార్డులు , జాతీయ చేనేత పురస్కారాలను చేనేత కార్మికులకు అందజేస్తారు.
4. పారిస్ ఒలింపిక్స్ లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా ఫైనల్స్ కు చేరుకున్నారు. మహిళల 50 కేజీల ఫ్రీ స్టైల్ రెజ్లింగ్ విభాగంలో వినేష్ ఫోగట్ సెమీ ఫైనల్స్ కు చేరుకున్నారు.

## RS- JAISHANKAR- BANGLADESH

బంగ్లాదేశ్ లోని అస్థిర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత్ ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులతో దౌత్యపరమైన మార్గాల ద్వారా సంప్రదింపులు జరుపుతోంది. 9,000 మంది విద్యార్థులు సహా మొత్తం 19 వేల మంది భారతీయులు ప్రస్తుతం బంగ్లాదేశ్ లో నివసిస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జయశంకర్ ఇవాళ రాజ్యసభలో ఈ అంశంపై ఒక ప్రకటన చేశారు. ఢాకాలోని రాయబార కార్యాలయం సూచన మేరకు గత నెలలోనే అధిక శాతం విద్యార్థులు భారత్ తిరిగి వచ్చారని ఆయన తెలిపారు. బంగ్లాదేశ్ లో

మైనారిటీల స్థితిగతులను భారత్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని , వారి రక్షణ , సంక్షేమాల కోసం పనిచేస్తున్న పలు సంస్థల కృషిని మంత్రి స్వాగతించారు. అయితే బంగ్లాదేశ్ లో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడే వరకు భారత్ నిశిత దృష్టితో వ్యవహరిస్తుందని జయశంకర్ సభలో వెల్లడించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సరిహద్దు భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. మాజీ ప్రధానమంత్రి హసీనా ముందస్తు అనుమతి తీసుకుని ఆమె గత రాత్రి ఢిల్లీ చేరారని విదేశాంగ మంత్రి వివరించారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయంతోపాటు, ఇతర ప్రాంతాల్లోని ఉప రాయబార కార్యాలయాలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం భద్రతను కల్పిస్తుందని జయశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**RS-MINIMUM BALANCE:**

పీఎం జన్ధన్ ఖాతాలు, కనీస నగదు నిల్వ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలకు కనీస నగదు నిల్వ అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కనీస నగదు నిల్వ నిర్వహించనందుకు ఖాతాదారుల నుంచి వివిధ బ్యాంకులు వసూలు చేసిన ఛార్జీలపై రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఆర్థిక మోసాలను ప్రభుత్వం ఎంత మాత్రం సహించబోదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆర్థిక మోసాలను తగ్గించడానికి బ్యాంకులు , ఆర్‌బిఐ తీసుకుంటున్న వివిధ చర్యలను కూడా ఆయన వివరించారు.

**NSD**

**LS-FINANCE BILL**

2024 ఆర్థిక బిల్లుపై లోక్ సభ ఇవాళ చర్చ ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ సభ్యుడు డాక్టర్ అమర్ సింగ్ చర్చను ప్రారంభిస్తూ కేంద్ర బడ్జెట్ అధిక వేతనం పొందే ప్రజలకు మాత్రమే ఉపశమనం కల్పించిందని , మధ్య తరగతి , పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే అంశంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

బీజేపీ సభ్యుడు నిషికాంత్ దూబే విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు. ప్రతిపక్షాలు అగ్నివీర్ పథకాన్ని విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. కేంద్ర బడ్జెట్ లో ఏంజెల్ పన్నును నిషేధించే ప్రతిపాదన చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని దూబే వివరించారు.

NSD

**WAYANAD- SEARCH OPERATION**

కొండ చరియలు విరిగిపడ్డంతో అల్లకల్లోలమైన వయనాడ్ లో వరుసగా ఎనిమిదో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మీన్మట్టి , పొత్తుకల్ , ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో సహాయక బృందాలు మృతదేహాలు , గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరం చేశాయి. సూచిపర్రాలోని సన్ రైజ్ వ్యాలీలో 12 మందితో కూడిన బృందం మృతదేహాల కోసం అన్వేషిస్తోంది. మృతదేహాలను తరలించేందుకు ఒక హెలికాప్టర్ ను అధికారులు సిద్ధంగా ఉంచారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారిని అందుబాటులో ఉన్న ఇళ్ళు , రిసార్టుల్లోకి తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

NSD

**UTTARAKHAND-RESCUE**

మరోవైపు ఉత్తరాఖండ్ లోని కేదార్ ఘాటి ప్రాంతంలో ఆరో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 11 వేల 7 వందల మంది భక్తులు , స్థానికులను సహాయక బృందాలు రక్షించాయి. మందాకిని నది మీద సైన్యం నిర్మిస్తున్న కాలిబాట వంతెన పూర్తి కావడంతో సహాయక చర్యలు ఊపందుకున్నాయి. రహదారులు, కాలి బాటలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నారు.

NSD

**VARANASI-COLLAPSE**

భారీ వర్షాల కారణంగా వారణాసిలోని కాశీ విశ్వనాథుని ఆలయాన్ని ఆనుకుని ఉన్న రెండు భవంతులు ఈ తెల్లవారు జామున కూలిపోవడంతో ఒక మహిళ మరణించగా, తొమ్మిది మంది

గాయపడ్డారు. బాధితులను ఆదుకోవాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాసి కమిషనర్ కౌశల్ రాజ్ శర్మను ఆదేశించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, చుట్టుపక్కల భవంతుల్లో నివసిస్తున్నవారిని రెండు , మూడు నెలల వరకు ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోవాల్సిందిగా సూచించామని కమిషనర్ తెలిపారు.

NSD

**NATIONAL HANDLOOM DAY**

పదవ జాతీయ చేనేత దినోత్సవం రేపు దేశవ్యాప్తంగా జరగనుంది. ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన నేత కార్మికులకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్క డ్ సంత్ కబీర్ అవార్డులు , జాతీయ చేనేత పురస్కారాలు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జౌళి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ తో పాటు పలు పారిశ్రామికవేత్తలు , ఎగుమతిదారులు , డిజైనర్లు, వెయ్యికి పైగా చేనేత కార్మికులు పాల్గొంటారు. చేనేత రంగపు ప్రాధాన్యతను , చేనేతలు దేశ ఆర్థిక , సామాజిక అభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను తెలియచెప్పడమే ఈ ఉత్సవాల ఉద్దేశం.

**PM - PREZ AWARD**

ఫిజీ దేశ అత్యున్నత పురస్కారం 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ 'ని అందుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలియజేశారు. ఇది ప్రతి భారతీయుడూ గర్వపడాల్సిన క్షణమని మోదీ అన్నారు. ద్రౌపది ముర్ము నాయకత్వానికి, భారత్, ఫిజీ ప్రజల మధ్య నెలకొన్న చారిత్రక బంధానికి ఈ పురస్కారం గుర్తింపు వంటిదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

NSD

**INDIAN HC UK**

UK పర్యటనకు వెళ్లే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని లండన్ లోని భారత హై కమిషన్ కార్యాలయం సూచించింది. స్థానిక ప్రసార మాధ్యమాలను గమనిస్తూ , భద్రతా ఏజెన్సీల

సూచనలు పాటించాలని , నిరసనలు జరిగే ప్రాంతాల్లో సంచరించవద్దని భారత హైకమిషన్ కోరింది. సౌత్ పోర్టులో జరిగిన కత్తిపోటు ఘటనలో ముగ్గురు పిల్లలు చనిపోవడంతో UKలో పెచ్చరిల్లిన వలసదారుల వ్యతిరేక అల్లర్ల దృష్ట్యా భారత హైకమిషన్ ఈ సూచనలు జారీ చేసింది.

NSD

**CM_USA**

ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్ లో తమ అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సెంటర్ నెలకొల్పనుంది. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని అధికారుల బృందంతో ఆ కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్ పై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ఈ కంపెనీ డేటా అనలిటిక్స్ , అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌లకు అవసరమయ్యే ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ అందిస్తుంది. రాబోయే మూడేళ్ళలో వెయ్యి మందికి పైగా ఉద్యోగులను నియమించుకొని శిక్షణను అందిస్తుంది.

SDP

**TRIBUTES:**

ఈరోజు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. ప్రజాప్రతినిధులు , ఉన్నతాధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి , ప్రజలు, నాయకులు, ఉన్నతాధికారులు ప్రొఫెసర్ జయశంకర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రు లు కె.తారక రామారావు , హరీష్ రావు జయశంకర్ కు నివాళులర్పించారు. మరో కార్యక్రమంలో కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సుష్మాస్వరాజ్‌కు నివాళులర్పిస్తూ... తెలంగాణ ప్రజలకు ఆమె

చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమానికి మద్దతుగా పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ కీలకపాత్ర పోషించారన్నారు.

**DESK**

**PARIS_OLYMPICS**

పారిస్ ఒలింపిక్ క్రీడల్లో జావెలిన్ త్రో విభాగంలో భారతీయ క్రీడాకారుడు నీరజ్ చోప్రా ఫైనల్స్ కు చేరుకున్నారు. క్వాలిఫికేషన్ రౌండ్లో 89.34 మీటర్లు జావెలిన్ విసిరి తుది పోరుకు అర్హత సాధించారు. మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ విభాగంలో వినేష్ పోగట్ సెమీ ఫైనల్స్ కు చేరుకున్నారు. క్వార్టర్ ఫైనల్లో ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానా లివాచ్ పై 7-5 తేడాతో విజయం సాధించింది.

**NSD**

**RS-JAISHANKAR BANGLADESH**

India is in close and constant touch with its nationals in Bangladesh through its diplomatic missions amid unrest in the neighbouring country. Around 19 thousand Indian nationals are presently in Bangladesh, including 9000 students. In a suo moto statement in the Rajya Sabha over the situation in Bangladesh this afternoon, External Affairs Minister Dr S Jaishankar said the bulk of the students have already returned to India last month on the advice of the High Commission in Dhaka. Dr Jaishankar informed the Upper House that New Delhi is monitoring the situation with regard to the status of minorities. There are reports of initiatives by various groups and organizations to ensure their protection and well-being. He said India welcomes these initiatives but will remain deeply concerned till law and order is visibly restored. He said Indian border guarding forces have also been instructed to be exceptionally in view of this complex situation. He said Bangladesh Prime Minister Sheikh Hasina had apparently decided to resign from her post after meeting with leaders of security establishments. He informed that she had requested approval to come to India for the moment and arrived in Delhi last evening. In the last 24 hours, New Delhi has also been in regular touch with the authorities in Dhaka. The External Affairs Minister added that the situation in Bangladesh is still evolving. Bangladesh Army Chief, General Waker-uz-Zaman, addressed the nation yesterday and spoke about assuming responsibility

and constituting an interim government. On India's diplomatic presence in the neighbouring country, the Minister informed that in addition to the High Commission in Dhaka, there are Assistant High Commissions in Chittagong, Rajshahi, Khulna and Sylhet. He said India expects the host government to provide the required security protection for these establishments and looks forward to their normal functioning once the situation stabilizes.

**RS-MINIMUM BALANCE**

Union Finance Minister Nirmala Sitaraman has clarified that minimum balance is not required for PM Jandhan accounts and basic savings bank deposit accounts. She was replying to a supplementaries during question hour in Rajya Sabha over charges recovered by various banks from account holders for non-maintenance of minimum balance. Minister of State for Finance Pankaj Chaudhary has stated that the government has a zero tolerance policy for financial fraud. He also informed various measures being taken by banks and RBI to minimize financial frauds.

**ANKIT:: KAMINI DP-I 06.08.2024**

**V/C- WAYANAD-SEARCH OPERATION**

"The rescue teams continued scouring the landslide hit areas of Wayanad for bodies, dismembered body parts and missing persons for the eighth day today. There was more focus on Meenmutty and Poththukal areas. A 12 member team comprising two trained forest officials, four members of the Special Operations Group and six army personnel were airdropped at the Sunrise Valley area of the Soochippara in Wayanad in search of more bodies. The terrain is inaccessible due to various factors including thick forests, presence of wildlife and steep rocks. A helicopter is kept ready to bring bodies, if found in the region. State School Education Minister V Sivankutty said schools where relief camps are organised, will resume classes once those staying there are accommodated elsewhere. The authorities are listing out the number of vacant houses, home stays and resorts in the region to accommodate temporarily, those staying in the relief camps.-- Raj Mohan, Akashani News, Kochi."

**UTTARKHAND-RESCUE OPERATION**

In Uttarakhand, relief and rescue operations in the disaster-affected Kedarghati area are in their final stage. Rescue is continuing for the sixth day today. Our state correspondent said that till now more than 11 thousand 7 hundred devotees and local people have been rescued safely.

Today about 1 hundred 50 local people have been sent from Shri Kedarnath to Bhimbali under the supervision of NDRF and SDRF. 1 hundred 61 people from Junglechatti were also taken to Chirbasa by NDRF. On one hand where the completion of the construction of the footbridge built by the Army on the Mandakini River in Sonprayag has brought great relief in rescue and relief operations, the work of restoration of roads and footpaths in Kedarghati has also started rapidly. Construction of trekking routes has started at various places under the supervision of the PWD team. At the same time, work has also started on washout areas and other damaged routes between National Highway Sonprayag to Gaurikund.

<><><>

**LS - FINANCE BILL**

Lok Sabha has taken up the Finance Bill, 2024 for consideration and passing. Initiating the discussion, Dr Amar Singh of Congress alleged that the Union Budget has provided relief to only people of higher income groups and has not taken care of middle and lower income groups. He said, the Country's agriculture growth is on decline. Dr Singh questioned the government on the issue of doubling farmers' income. Participating in the discussion, Nishikant Dubey of BJP said, the Union Budget has proposed abolishing Angel tax which will boost Start-ups and Job prospects of youth in the country. He questioned the opposition for criticizing the Agniveer Scheme. Mr Dubey hit out at opposition on the allegation of misuse of Central Agency saying CBI and ED have been given freehand to act against corruption cases. The discussion is underway.

**VARANASI COLLAPSE**

One lady died while 9 other injured when two buildings adjacent to the Kashi Vishwanath temple in Varanasi collapsed today morning. Prime Minister Narendra Modi spoke to the commissioner of Varanasi Kaushal Raj Sharma about the incident and asked him to help the affected people. Incident took place in wee hours when two old buildings collapsed due to heavy rain. Teams of the police, National Disaster Response Force (NDRF), doctors, and a dog squad rushed to the spot soon after receiving information about the incident and all the injured have been admitted to the hospital. Commissioner Varanasi Kaushal Raj Sharma said that owners of the old and depleted houses near Kashi Vishwanath temple have been asked to shift to other locations for next two or three months for their own safety.

<><><>

**EVE PARIS OLYMPICS SCHEDULE**

At Paris Olympics 2024, Neeraj Chopra started the javelin throw qualification event with a monstrous throw of 89.34m and has qualified for the final. Whereas Kishore Jena finishes at 15th spot in Group A qualification round. In the women's 50kg freestyle Wrestling events, Vinesh Phogat continues to dream for her first-ever Olympic medal as she defeated Japanese world champion wrestler Yui Susaki 3-2 in the round of 16 and entered Quarter Finals. In Hockey, the Harmanpreet Singh-led side has put on a spirited show at current edition so far. They were down to 10 men in the first half of the quarter-final match against Great Britain but put on a defensive masterclass to eventually seal their place in the semi-finals. Goal Keepar P R Srijesh has kept the team afloat with some brilliant saves through out the tournament and will play a key role against Germany. Besides, Skipper Harmanpreet is in sublime form and also bagged seven goals is expected to swell on the crucial day. India are the most successful hockey nation in Olympic history, having won 12 medals: eight gold, one silver, and three bronze. However, India last featured in the Olympic final 44 years ago at Moscow 1980. The India vs Germany hockey semi-final will be played at the Yves-du-Manoir Stadium at 10:30 PM IST today.

**SANJIO EP-I 06.08.2024**

**NATIONAL HANDLOOM DAY**

10th National Handloom Day will be celebrated tomorrow in New Delhi. Vice President Jagdeep Dhankar will confer Sant Kabir Awards and National Handloom Awards to handloom weavers for their outstanding contribution in handloom sector. During the event award Catalogue and Coffee Table Book Parampara- Sustainability in Handloom Traditions of India will be released by the Vice President. Union Minister of Textiles, Giriraj Singh, Industry representatives, exporters, designers and more than one thousand weavers across the country will be attending this event. Different activities will be organised across the country as a part of celebrations. The celebrations aim to generate awareness about the importance of the handloom sector and its contribution to the socio-economic development of the country. **<><> SAKLEN/1620**